నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

శాలిగౌరారంలో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఏడీఏ రామారావునాయక్

శాలిగౌరారం, మే 28 : రైతులకు కల్తీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్ప వని నకిరేకల్ ఏడీఏ రామారావునాయక్ హెచ్చ రించారు. మండల కేంద్రంలోని పలు ఫర్టిలై జర్స్ దుకాణాలను మంగ ళవారం ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీ ధర కంటే అధ నంగా అమ్మినట్లు సమా చారం వస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. రికా ర్డులను పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవ సాయ అధికారి సౌమ్యశృతి పాల్గొన్నారు.

విత్తనాల కొనుగోళ్లలో రైతులు జాగ్రత్తలు పాటించాలి : ఏఓ సైదానాయక్

మాడ్గులపల్లి, మే 28: రైతులు విత్తనాలను కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తలు పాటిం చాలని ఏఓ సైదానాయక్ సూచించారు. మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను మంగళవారం ఆయన పరిశీలించి మాట్లా డారు. రైతులు విత్తనాలు కొనేటప్పుడు తప్ప నిసరిగా రశీదు తీసుకోని పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపర్చుకోవాలన్నారు. అలాగే కొనుగోలు సమయంలో లాట్ నంబర్లు, విత్తన ప్యాకెట్ లేబుళ్లను చూసుకో వాలని రైతులకు సూచించారు. కార్యక్ర మంలో రైతులు పాల్గొన్నారు.

చెరువు శిఖం ఆక్రమిస్తే చర్యలు తప్పవు

- ఆర్డీఓ శ్రీనివాస్‌రావు
- జేసీబీ స్వాధీనం, ఇద్దరిపై కేసు

పందిర్లపల్లి చెరువును పరిశీలిస్తున్న ఆర్డీఓ శ్రీనివాస్‌రావు.

మిర్యాలగూడ, మే 28: చెరువు శిఖం ఆక్రమిస్తే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ శ్రీని వాస్‌రావు హెచ్చరించారు. మండలంలోని యాద్గార్‌పల్లి పందిర్లపల్లి చెరువును మంగ ళవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. కలెక్టర్ ఆదేశా నుసారం పందిర్లపల్లి చెరు వును పరిశీలించి అక్రమంగా తవ్వకాలు జరుపుతున్న జేసీ బీని సీజ్ చేశామని, భూములను ఆక్రమి స్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేశా మన్నారు. డివిజన్ పరిధిలోని చెరువులన్నీం టిని త్వరలో సర్వే చేపట్టి నివేదిక సమర్పిం చాలని డీఐ, మండల సర్వేయర్‌ను, ఇరిగేషన్ అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. మండలంలోని రుద్రారం గ్రామంలోని రుద్రప్ప చెరువు మొత్తం 360 ఎకరాలు కాగా చెరువును సర్వే చేయించగా సుమారు 120 ఎకరాలు కబ్జాకు గురైనట్లు గుర్తించామ న్నారు. ఆ చెరువుకు సంబంధిత అధికారులు హద్దులు నిర్ణయించాలన్నారు. ఆయన వెంట ఇరిగేషన్ ఏఈ విజయలక్ష్మి, ఆర్ఐలు ఠాగూర్, రామకృష్ణ, సత్యనారాయణ ఉన్నారు.

చెరువు శిఖం ఆక్రమించిన వారిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

మిర్యాలగూడ, మే 28 : మండలంలోని యాద్గార్‌పల్లిలోని పందిర్లపల్లి చెరువు శిఖం ఆక్ర మిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఏఐకేఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ హరిచందనకు మంగళ వారం ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య మాట్లా డుతూ గ్రామానికి చెందిన కొందరు పందిర్లపల్లి చెరువు శిఖం అడ్డూ అదుపు లేకుండా కబ్జా చేస్తున్నా ఆయా శాఖల అధికారులు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు స్పందించి చెరువు శిఖం ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోని చెరువుకు హద్దులు నిర్ణ యించాలని కోరారు.

గ్రామీణ ఉత్సవాలు ఐక్యతను పెంపొందిస్తాయి

కురుమర్తి గ్రామంలో రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

కట్టంగూర్, మే 28 : గ్రామాల్లో నిర్వ హించే ఉత్సవాలు ప్రజల్లో ఐక్యతను పెంపొం దిస్తాయని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని కురుమర్తి గ్రామంలో మంగళవారం నిర్వహించిన రేణుకా ఎల్లమ్మ తల్లి పండుగలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల అభివృ ద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మాద యాద గిరి, మాజీ సర్పంచ్ బూరుగు శ్రీను, మాజీ ఎంపీటీసీ దార భిక్షం, కుందారపు వెంకట్ రెడ్డి, గండమల్ల అంతయ్య పాల్గొన్నారు.

బిల్ కలెక్టర్లకు కనీసం వేతనం చెల్లించాలని వినతి

నల్లగొండ సిటి మే 28 : విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న బిల్ కలెక్టర్లకు జీఓ నంబర్ 11 ప్రకారం కనీస వేతనం చెల్లించాలని కోరుతూ మంగళవారం ఎస్ఈ చంద్రమోహన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మయ్య మాట్లాడుతూ ఎల క్ట్రిసిటీ రెవెన్యూ కార్యాలయంలో 650 మంది బిల్ కలెక్టర్లు దాదాపుగా 25 యేండ్లుగా కమీ షన్ పద్ధతిలో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఒక బిల్‌కు రూరల్ ఏరియాలో రూ.2.75 పైసలు, టౌన్ ఏరియాల్లో రూ.2 చెల్లిస్తున్నా రని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన గృహ జ్యోతి పథకంతో బిల్‌లు కట్టే వినియోగదా రుల సంఖ్య తగ్గడంతో నెలకు రూ. 2 వేలు కూడా రావడం లేదని అన్నారు. కార్యక్ర మంలో వీరారెడ్డి, పర్వతరెడ్డి ఉన్నారు.

నాంపల్లిలో అక్రమ నిర్మాణాలపై విచారణ

నాంపల్లి, మే 28 :మండల కేంద్రంలో ప్రభుత్వ ఉద్యోగుల స్థలంలో అక్రమంగా ని ర్మాణాలు చేపట్టారని మండల ప్రభుత్వ ఉద్యో గులు ఇటీవల డీపీఓకు ఫిర్యాదు చేశారు. దాంతో డీఎల్‌పీఓ రాం మోహన్‌రావు మండ లకేంద్రంలో మంగళవారం విచారణ చేపట్టా రు. నిర్మాణం చేపట్టిన వారి డాక్యుమెంట్స్, ఉ ద్యోగుల స్థలానికి సంబంధించిన డాక్యుమెం ట్స్‌ను ఆయన పరిశీలించారు. ఇరువర్గాల వా రిని వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్మా ణం చేపట్టిన ప్రదేశానికి వెళ్లి వివరాలను సేక రించారు. పూర్తి స్థాయి నివేదిక డీపీఓకు అంద జేస్తానన్నారు. సమస్య పరిష్కారమయ్యే వర కు నిర్మాణాలు చేపట్టొద్దు అని ఆదేశించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ అర్జెంట్‌గా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & ITI మెకానిక్స్ కావలెను. మంచి జీతం, వసతి సౌకర్యం కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-339514-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

పెండింగ్ వేతనాలు చెల్లించాలని ధర్నా

- అన్ని మండల కేంద్రాల్లో పంచాయతీ కార్మికుల ఆందోళన

దామరచర్ల ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికులు

దామరచర్ల, మే 28 : పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని కోరుతూ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ వర్కర్లు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ బైరం దయానంద్ మాట్లాడుతూ దాదాపుగా ఆరు నెలలుగా గ్రామ పంచాయతీ వర్కర్లకు జీతాలు ఇవ్వక పోవడంతో అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అలాగే పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఒకటో పీఆర్‌సీలో ప్రక టించిన 30శాతం వేతనాలకు చెల్లించాల న్నారు. అనంతరం సమస్యలు పరిష్కరించా లని కోరుతూ ఎంపీడీఓ కార్యాలయంలో విన తిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూని యన్ నాయకులు వాడపల్లి శ్రీరాములు, ఎస్కే జైవీర్, సైదులు, బంటు నాగయ్య, మేరమ్మ, జూలమ్మ పాల్గొన్నారు.

- త్రిపురారం : మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట మంగళవారం పంచా యతీ కార్మికులు ధర్నా చేశారు. ఈ సంద ర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల జిల్లా అధ్యక్షుడు పోలె సాంబయ్య మాట్లాడుతూ నెలల తరబడి వేతనాలను పెండింగ్‌లో ఉంటే కార్మికులు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. కొన్ని నెలలుగా వరకు వేతనాలు రాకపోవ డంతో కార్మికులు అర్ధాకలితో అలమటిస్తున్నా రని ఆరోపించారు.అనంతరం ఎంపీఓ కోడి రెక్క రాజేందర్‌కుమార్‌కు వినతిపత్రం అంద జేశారు. కార్యక్రమంలో సురేశ్ శ్రీను, ము త్తమ్మ, మహస్త్రష్, వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, సైదులు, బ్రహ్మచారి, రాములు, ఆండాలు, లలితమ్మ, సాలమ్మ, వెంకటమ్మ, బుచ్చమ్మ పాల్గొన్నారు.


త్రిపురారం : ఎంపీడీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న పంచాయతీ కార్మికులు

- చిట్యాల : పెండింగ్ ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ పంచా యతీ కార్మికులు మంగళవారం స్థానిక ఎంపీ డీఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేశ్ మాట్లాడుతూ తక్కువ వేత నాలతో పనిచేస్తూ ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పంచాయతీ వర్కర్లు 4 నెల లుగా వేతనాలు రాక మరింత ఇబ్బందులు పడుతున్నారని అన్నాడు. అనంతరం ఎంపీ డీఓ ఎస్‌పీ విజయలక్ష్మికి వినతిపత్రం అందజే శారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నెల్లి కంటి నర్సింహ, మహంకాల బాలమ్మ, వలి గొండ లింగమ్మ, కాసర్ల యాదయ్య, ముది గొండ లలిత, సత్తమ్మ పాల్గొన్నారు.
- మాడ్గులపల్లి :పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదల చేసి తమను ఆదుకోవాలని గ్రామ పంచాయతీ కార్మికులు కోరుతూ మండల కేంద్రంలో ఎంపీడీఓ తిరుమలస్వామికి వినతి పత్రం అందజేశారు. కొన్ని నెలలుగా వేతనా లను పెండింగ్‌లో ఉన్నాయని దీంతో తాము ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా మని అన్నారు. కార్యక్రమంలో నర్సయ్య, సీహెచ్.జానయ్య, వెంకన్న, మారయ్య, అంజమ్మ, సునీత, సైదులు, రాజశేఖర్‌రెడ్డి, ఇమాన్యుయేల్, సులోచన పాల్గొన్నారు.


చిట్యాల ఎంపీడీఓకు వినతిపత్రం ఇస్తున్న పంచాయతీ వర్కర్లు

మాడ్గులపల్లిలో..

ఎన్టీఆర్ జయంతి

మిర్యాలగూడటౌన్, మే 28 : టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీటీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోగుల సైదులు గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని పట్టణంలోని సాగర్‌రో డ్డులో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో నాయకులు జడరాములు యాదవ్, పోగుల సైదులు గౌడ్, మైనార్టీ సయ్యద్ భాషా, మహమ్మద్ భాషా, మాన్యనాయక్, వడ్డెబోయిన నాగేందర్, దైదరాజు,ప్రభాకర్ పాల్గొన్నారు.

నకిరేకల్ : మాజీ ముఖ్యమంత్రి నంద మూరి తారకరామారావు జయంతి వేడు కలు నకిరేకల్‌లో నిర్వహించారు. ఇందిరా గాంధీ మెయిన్ సెంటర్‌లో ఎన్టీఆర్ చిత్రప టానికి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి యాతాకుల అంజయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు, అనాథలకు పండ్లు పంపిణీ చేశారు. కార్య క్రమంలో భువనగిరి పార్లమెంట్ కమిటీ అధికారి ప్రతినిధి నక్కరాంబనేష్, మండ లాధ్యక్షుడు అంతటి రాములు, మున్సిపా లిటీ అధ్యక్షులు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

'అభివృద్ధి పనుల నిధులు మంజూరు చేయండి'

శాలిగౌరారం, మే 28 : గ్రామంలో చేసిన అభివృద్ధి పనులకు ఎంబీ రికార్డు పూర్తయి నిధులు మంజూరైనా సంబంధిత ప్రత్యేకాధికారి డబ్బులను ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారని మాజీ సర్పంచ్ దండ రేణుకాఅశోక్‌రెడ్డి ఆరోపించారు. మండల కేంద్రంలో మంగళవారం విలేకరుల ఎదుట తమ గోడును వెల్లబోసుకున్నారు. గ్రామంలో ప్రజల సౌకర్యార్థం గత ప్రభుత్వం మంజూరు చేసిన వివిధ పను లను పూర్తి చేశామని అట్టి పనులకు మొత్తం రూ.2,88,674 తమ పదవి కాలంలోనే 23-11-2023 రోజు గ్రామ పంచాయతీ ఖాతాలో జమ అయినట్లు తెలిపారు. ఆ సమయంలో ఒత్తిడితో కూడిన పనులు ఉండడం వల్ల తాము చూసుకోలేకపోయా మని, గత కొన్ని నెలల నుచి డబ్బులు ఇవ్వాలని పలు మార్లు తిరిగినా పట్టించుకో వడం లేదని ఆరోపించారు. పంచాయతీ కార్యదర్శిని డబ్బులు ఇవ్వాలని కోరగా ప్రత్యేకాధికారి, ఎంపీఓ, ఎంపీడీఓల నుంచి ఏవైనా ఆదేశాలు వస్తే ఇస్తామని చెప్పినట్లు తెలిపారు.

ఈవిషమయై ప్రత్యేకాధికారి రాంబా బును వివరణ కోరగా సర్పంచ్ రేణుక తన పదవీ కాలంలో పనులు చేసింది నిజమే..కానీ ప్రస్తుతం పంచాయతీలో అందుబాటులో ఉన్న నిధుల నుంచి 80 శాతం పంచాయతీ నిర్వాహణ కోసం ఉంచుకోని మిగతా 20శాతం నిధులలో విడుతల వారీగా డబ్బులు చెల్లిస్తామని పేర్కొన్నారు.

భీమ్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆర్థిక సాయం

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న భీమ్ సోల్జర్స్ ఫౌండేషన్

మాడ్గులపల్లి, మే 28: మండలంలోని తోపుచర్ల గ్రామానికి చెందిన పద్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న భీమ్ సోల్జర్స్ ఫౌండేషన్ సభ్యులు మంగళవారం కుటుంబసభ్యులను పరామ ర్శించి రూ.5వేలు అందజే శారు. ఫౌండేషన్ సభ్యులు ప్రణవ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మిర్యాలగూడ, మే 28: పట్టణంలోని 33కేవీ ఎఫ్‌సీఐ సబ్‌స్టేషన్ నుంచి 11కేవీ ఇండ స్ట్రియల్ 1, 11కేవీ ఎఫ్‌సీఐ మిర్యాలగూడ ఫీడర్లు జాతీయ రహదారి పక్కన ఉన్న 11కేవీ లైన్ షిఫ్టింగ్ పనులు కోసం మంగళవారం ఉదయం 7 నుంచి 9గంటల వరకు ఎఫ్ సీఐ, ప్రకాశ్‌నగర్, బాపూజీన గర్ కాలనీల్లో సరఫరా నిలిపివే యనున్నట్లు విద్యుత్ ఏఈ ఎస్.వెంకటేశ్వర్లు మంగళ వారం తెలిపారు. విద్యుత్ విని యోగదారులు సహకరించా లని కోరారు.

నేడు శాలిగౌరారం మండల సర్వ సమావేశం

శాలిగౌరారం, మే 28 : మండల సర్వ సభ్య సమావేశం బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాల యంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ అధికారి రేఖల లక్ష్మయ్య మంగళవారం తెలిపారు. ఈ సమా వేశానికి మండల ప్రాదేశిక సభ్యులు, సంబంధిత అధికారులు విధిగా హాజరు కావాలని కోరారు.

టీఎస్‌వైఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మస్తాన్

శాలిగౌరారం, మే 28 : రాష్ట్ర స్టూడెంట్ యూత్ అసోసియేషన్(టీఎస్‌వైఏ)రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండలంలోని పెర్కకొండారం గ్రామానికి చెందిన దేవరకొండ మస్తాన్‌ను నియమించినట్లు అసోసియే షన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు రింగు రాంబాబు మంగళవారం ప్రకటించారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా మండల కేంద్రంలోని బాలిశెట్టిగూడేనికి చెందిన నర్సింహను నియమించినట్లు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదాలకు నివారణకు చర్యలు

- డీఎస్పీ గిరిబాబు

పెద్దఅడిశర్లపల్లి, మే 28 : కోదాడ- జడ్చర్ల జాతీయ రహదారిపై అంగడిపేట స్టేజీ సమీపంలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని డీఎస్పీ గిరిబాబు ఎస్ఐను ఆదేశించారు. మంగళ వారం అంగడిపేట స్టేజీ వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి చెందిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ ప్రదేశంలో అధికంగా ప్రమా దాలు జరుగడానికి కారణాలను అడిగి తెలుసుకు న్నారు. తక్షణమే హెచ్చరిక బోర్డులను, స్పీడ్ బ్రేక ర్లను ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు డ్రంకె న్‌డ్రైవ్ పరీక్షలు చేపట్టాలని ఎస్ఐ నర్సింహులుకు సూచించారు.

నష్ట పరిహారం చెల్లించాలని తాసీల్దార్‌కు వినతి

కట్టంగూర్, మే 28 : తీవ్ర గాలి దుమారానికి ఇండ్లు కూలిపోయిన బాధితులకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలని సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం తాసీల్దార్ గుగులోతు ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆపార్టీ మండల కార్యదర్శి పెంజర్ల సైదులు మాట్లాడుతూ పలు గ్రామాల్లో ఈదురుగాలులకు ఇండ్లు, రేకుల షెడ్లు, కూలిపోయాయని రెవెన్యూ అధికారులు గ్రామాల్లో పర్యటించి నష్టాన్ని అంచనా వేసి బాధి తులను ఆదుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో జాల రమేశ్, కట్ట బక్కయ్య తదితరులు ఉన్నారు.

బైక్ దొంగల అరెస్ట్

కట్టంగూర్, మే 28 : జల్సాలకు అలవాటుపడి బైక్‌లను చోరీ చేస్తున్న దొంగలను మంగళవారం కట్టంగూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ శ్రీను తెలిపిన వివరాల ప్రకారం.. కురుమర్తి క్రాస్‌రోడ్డు వద్ద వాహనాలు తనఖీలు చేస్తుండగా మిర్యాలగూడ మండలం బొ్రడాయి అన్నారం గ్రామానికి చెందిన చెన్నబోయిన రవి, కొణతం మహేశ్‌లు బైక్‌పై అనుమానాస్పదంగా కనిపిం చారు. దాంతో వారిని అదుపులోకి తీసుకొని విచా రించగా మిర్యాగూడెం, తిప్పర్తి, కనగల్, నకిరేకల్, కట్టంగూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నా లుగు బైక్ లతో పాటు స్కూటీని దొంగత నం చేసి వాటిని హైదరాబాద్‌లో విక్రయించేందుకు వెళ్తున్నట్లు ఒప్పుకున్నారు. బైక్‌లను స్వాధీనం చేసుకొని ఇరు వురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

అయిటిపాములలో వ్యక్తి ఆత్మహత్య

కట్టంగూర్, మే 28 : మానసిక స్థితి సరిగా లేని వ్యక్తి విద్యుత్ తీగలు పట్టుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఘటన మండలంలోని అయిటిపా ముల గ్రామంలో మంగళవారం జరిగింది. సూర్యాపేట మండలం కాసరాబాద్‌కు చెందిన నిమ్మనగోటి నరేశ్(27)కు కొంత కాలంగా మాన సిక స్థితి బాగాలేదు. తాను చనిపోతానని తల్లిదం డ్రులకు చెబుతూ ఉండగా వద్దని వారు ధైర్యం చెప్పినా నరేశ్‌లో ఏమాత్రం మార్పురాలేదు. బైక్ అయిటిపాములకు వచ్చి గ్రామ శివారులోని హైటె న్షన్ విద్యుత్ స్తంభంపైకి ఎక్కి తీగలపై దూకడంతో షాక్ గురై అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీ సులు సంఘటన స్థలం వద్దకు చేరుకుని మృతుడి డ్రైవింగ్ లైసెన్స్ ఆధారంగా మృతుడు నరేశ్ గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోర్టుమార్టం కోసం నకిరేకల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడి తండ్రి యల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.శ్రీను తెలిపారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

- దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్



పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట(దేవరకొండ), మే 28 : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎ ంచుకొని అధిరోహించాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనా వత్ బాలూనాయక్ అన్నారు. దేవరకొండ పట్టణంలోని సెయింట్ మేరి పాఠశాలలో మంగళవారం పదో తరగతిలో ప్రతిభ కనబ ర్చిన విద్యార్థులకు నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్య సించి ఉన్నత లక్ష్యాలకు అనుగుణంగా కష్టపడి చదవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నేరే డుగొమ్ము ఎంపీపీ బిక్కునాయక్, కొర్ర రాంసింగ్‌నాయక్, హరికృష్ణ, బాబురాం, సుభాశ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పరామర్శ


హాలియాలో కాంగ్రెస్ నేత మల్గిరెడ్డి లింగారెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

హాలియా, మే 28 : సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మల్గిరెడ్డి లింగారెడ్డి ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి మంగళవారం హాలియాలో లింగారెడ్డి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకు న్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు అల్లి పెద్దిరాజు, పురుషోత్తం, సతీశ్‌రెడ్డి, వెంక ట్‌రెడ్డి, అంజత్‌ఖాన్ తదితరులున్నారు.

ప్రభుత్వ భూమి నుంచి అక్రమంగా మట్టి తరలింపు

- పట్టించుకోని అధికారులు

అజ్మాపురంలో ప్రభుత్వ భూమిలో అక్రమంగా జరుగుతున్న మట్టి తవ్వకాలు

పెద్దఅడిశర్లపల్లి, మే 28 : మండలంలోని అజ్మాపురం గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ భూమి నుంచి కొందరు అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. అజ్మా పురం నుంచి మల్లాపురం వెళ్లే దారిలో సర్వే నం8లో ఉన్న ప్రభుత్వ భూమిలోంచి ఎర్ర మట్టిని జేసీబీల సాయంతో తవ్వి టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. మైనింగ్‌శాఖ అనుమతులు లేకుండా కొంత మంది మూడు రోజుల నుంచి పగలు, రాత్రి తేడా లేకుండా మట్టిని తరలించి ఇటుక బట్టీల వారికి, ఇతరులకు అమ్ముకొని సొమ్ము చేసు కుంటున్నారు. అయినా మైనింగ్ అధికారులు గానీ, రెవెన్యూశాఖ వారు గానీ పట్టించుకో వడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి మట్టి తవ్వకాలు నిలిపివేయాలని కోరుతున్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో రికార్డుల తనిఖీ

అనుముల అలీనగర్‌లో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా శిశు సంక్షేమ అధికారి సక్కుబాయి

హాలియా, మే 28 : హాలియా ఐసీడీఎస్ పరిధిలోని అనుముల మండలం నాయుడు పాలెం, అలీనగర్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను మహిళ, శిశు సంక్షేమ అధికారి సక్కుబాయి మంగళవారం సందర్శించారు. గతంలో అంగన్‌వాడి కేంద్రాల్లో టీచర్లు నమోదు చేసిన పిల్లల బరువులు, ఎత్తులను పరిశీలించారు. ఎన్‌హెచ్‌ఎఫ్ఎస్ -5 అంచనా ప్రకారం ఎంతమంది పిల్లలు ఉన్నారు. టీచర్స్ తీసిన ఫ్యామిలీ సర్వేగ్రోత్‌లో బరువులు, ఎత్తులు ఎన్‌హెచ్‌ఎఫ్ఎస్ డేటాతో సరి చూశారు. సూపర్‌వైజర్లు ప్రతి పది రోజులకు ఒక్కసారి డేటాను చెక్ చేయాలని సూచిం చారు. కార్యక్రమంలో సీడీపీఓ గంధం పద్మా వతి, ఏసీడీపీఓ సువర్ణ, డీసీ సతీశ్, సూపర్‌వై జర్ రమాదేవి, కమలాబాయి, సరిత, రాజరా జేశ్వరి, సైదాబేగం, నాగమణి, విజయలక్ష్మి, యాదమ్మ, గౌసియా తదితరులున్నారు.

పాము కాటుతో యువకుడి మృతి

సపావత్ శంకర్ (ఫైల్)

తిరుమలగిరి(సాగర్), మే 28 : పాము కాటుతో యువ కుడు మృతి చెందిన ఘటన మండలంలోని జువ్విచెట్టుతం డాలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిసిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సవావత్ శంకర్(26) హైదరాబాద్‌లో ఉంటూ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. పట్టభ ద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో ఓటు వేసేందుకు సోమవారం గ్రామానికి వచ్చాడు. మండల కేంద్రంలో ఓటు వేసిన అనంతరం ఇంటి వద్ద పని ఉండడంతో ఉండి పోయాడు. వారి ఇంట్లో బంధువులు రావ డంతో రాత్రి ఇంట్లో స్థలం సరి పోక బయట వరండాలో నిద్రిం చాడు. రాత్రి 2 గంటల సమ యంలో పాము శంకర్ చెవి మీద కరిచింది. తనను ఏదో కరి చినట్లు కుటుంబసభ్యులకు తెలు పడంతో వారు అతడిని హుటా హుటిన సాగర్ కమలానెహ్రూ ఆస్పత్రికి తరలించారు. అక్కడ శంకర్‌కు ప్రథమ చికిత్స చేసిన అనంతరం వైద్యుల సూచన మేరకు నల్లగొండ ప్రభుత్వాసుప త్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. శంకర్ తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నారా యణరెడ్డి తెలిపారు.

30 నుంచి జిల్లా స్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలు

హాలియా, మే 28 : ఈ నెల 30 నుంచి జూన్ 1 వరకు అనుముల మండలం మదారిగూడెం గ్రామంలో జిల్లా స్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలను నిర్వహించనున్నట్లు క్రీడా నిర్వాహకులు ఆవుల చంద్రశేఖర్ మంగళవారం తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయ నున్నట్లు పేర్కొన్నారు. క్రీడల్లో పాల్గొనే వారు రూ. 500 ఎంట్రీ ఫీజు చెల్లించి తమ జట్టు పేరును నమోదు చేసుకోవాల్సిందిగా ఆయన సూచిం చారు. వివరాల కోసం 9505442927,9912682013 నంబర్లును సంప్రదించాలని సూచించారు.